# 8

# సిలువ వేయుట

## మత్తయి 27:31-54; మార్కు 15:20-39; లూకా 23:26-47; యోహాను 19:17-30

*"మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది" (యెషయా 53:5).*

ఆంగ్ల భాషలో "సిలువ" అనే దానికంటె ఏ రెండు ఆంగ్ల పదములు ఎక్కువ అర్థవంతమైనవికావు! సిలువను గూర్చి చదువుటకు మనము భయముతో కూడిన హృదయంతో చేరాలి. దాని చేత రక్షింపబడిన వారందరు జీవితాంతము చదవ వలసిన విషయమది.

*సిలువ వేయుట!* ఎంతటి హింసాత్మకం, అనాగరికం, కౄరమైన మరియు మానవ హీనమైనది! బహుశా, పారసీకులు దీనిని కనుగొనియుంటారు మరియు తర్వాత రోమీయుల చేత స్థిరపరచబడింది.

ఆ కాలములో, సిలువవేయడము వలన రోమా ప్రతిష్టత దిగజారినది. ఈ పద్ధతిలో మరణశిక్ష వేయడం అవమానించుటకు చేసే చివరి విధానం. రోమా ప్రభుత్వం రోమీయులను సిలువవేయలేదు. యూదులు సిలువవేయడాన్ని హీనంగా చూచారు (ద్వితీయోపదేశకాండము 21:23; గలతీయులకు 3:13); అది వారియొక్క ఆచరణ కూడా కాదు. యేసును చూచినంత క్రూరంగా ఈనాడు, జంతువుల యెడల కూడా వ్యవహరించడం లేదు.

ఆధునికమైన ఈ నాగరికత, సిలువ వేయడాన్ని తిరస్కరిస్తుంది, అయినప్పటికి ప్రపంచంలో చాలావరకు పెద్ద శిక్షలను అమలుపరచుచున్నారు. ఈనాడు మరణ దండనను అమలుపరచునప్పుడు, సాధారణంగా, అది త్వరగా, నొప్పిలేకుండా మరియు వీలైనంతవరకు మానవత్వముతో జరుగుతుంది.

*కొరడాలతో కొట్టడం!* రోమీయులు మరణ శిక్ష అమలుపరచడంలో కొరడాలతో కొట్టడం న్యాయబద్ధమైన ప్రాథమిక చర్య. ఆయన శ్రమలతో కూడా కొరడాలతో కొటబడును, అని యేసు ప్రవచించినాడు (మత్తయి 20:17-19; మార్కు 10:32-34; లూకా 18:31-34), మరియు ఆయన అలాగు కొట్టబడ్డాడు.

కొరడాలతో కొట్టడమనేది హింసాత్మకమైనది. ఇది గాయములను, వంటిమీద చారలను, శరీరము బొబ్బలెక్కును. కొన్ని సమయాలలో కళ్ళు మరియు పళ్ళు బయటకు

వచ్చేస్తాయి. కొంతమంది మనుష్యులు దీనివలన చనిపోతారు. కొరడాలతో కొట్టడమే, అయినప్పటికి, ఇది ఉరిశిక్షకు కాదు. శిక్షకొరకు కొరడా; మరణం కొరకు చీలలు. కఠినపరచబడిన, అనుభవం కలిగిన రోమా సైనికులకు తెలుసు ఎప్పుడు ఆపవలెనో. ఈ కొరడాలతో కొట్టడం వలన సిలువవేయడంలోని బాధ పెంచబడును.

పిలాతు యేసుని పట్టుకొని కొరడాలతో కొట్టించెను (మత్తయి 27:26; మార్కు 15:15; యోహాను 19:1), వాతలుపడిన, రక్తం కారుచున్న యేసును చూచి ఆ జనసమూహము యొక్క జాలి కలిగిన సహకారము పొందుతాడని అనుకొన్నాడు. అతను ఇలా చెప్పాడు, "ఇదిగో, ఈ మనుష్యుడు!" (యోహాను 19:5). పిలాతు యొక్క తంత్రం ఇక్కడ పనిచేయలేదు. పిలాతైనను లేదా యేసు అయినను ఏ విధమైన జాలిని పొందలేదు.

*చనిపోవుచున్నాడు!* సిలువ వేయడం అనునది జనుల మానవత్వపు ఆధిక్యతను దిగజారుస్తుంది. ప్రాథమికంగా, మానవుని చంపుటకు సిలువను వేస్తుంటారు అయినా అతనిని ఎంతవీలైతే అంతవరకు బ్రతికి వుండనిస్తారు. ప్రజల యొక్క దృష్టిలో, ఒక మనుష్యుడు నగ్నంగా విడువబడ్డాడు (ప్రయోగాత్మకమైన ఉద్దేశ్యాలన్నిటికొరకు), నిస్సహాయుడు, మరియు బహిరంగంగా నిందించబడుచున్నాడు. ఈ నొప్పినంతటినీ భరించుచు, మనిషి కొన్నిరోజులు బ్రతికియుండవచ్చును. చాలామంది రెండు లేదా మూడు రోజులు బ్రతికియుంటారు. ఎంతటి భయంకరమైనది! వింతైనదేమంటే, అక్కడ ఎక్కువగా రక్త నష్టము జరుగలేదు. ఏ రక్తనాళములు గాయపడలేదు. అయినాగాని, ఊపిరి పీల్చుకొనుటకు అతి కష్టమైనది. గాలి లోపలికి పీల్చుకోవడముకంటే బయటకు వదలడము చాలా కష్టమైనస్థితి. ఊపిరి పీల్చుకొనుటకు ఒక మనుష్యుడు కాళ్ళచేత పైకి నెట్టబడును, చీలలనుండి కలుగు నొప్పిని ఇది ఎక్కువగా చేయును. ప్రాథమికంగా మరణమనేది అమితమైన భయము లేదా ఊపిరాడకపోవడం వలన కలుగును. కాళ్ళు విరగగొట్ట బడినప్పుడు, బాధితుడు కొన్ని నిమిషాలలోనే చనిపోవును.

"భరించలేని బాధ" అను పదమునకు వాస్తవమైన అర్థము "సిలువలో నుండి" అని. సిలువమీద ఉన్న సమయంలో ఒకని యొక్క విచారము పెరుగును. సిలువ మీద స్థితి కఠినమైనది. నొప్పి చాలా తీవ్రమవుతుంది. తలనొప్పిగాను, దాహముతో మండి పోతూ, నరములు మరియు కండరములు బిగుసుకు పోతూ ఉండగా – శరీరము నిరాటంకంగా లక్ష తీవ్రమైన దెబ్బలంతటి శ్రమను పొందియుంది.

*గాయములు!* ఒక వ్యక్తి గాయపరచబడుటకు ఐదు మార్గాలున్నాయి. యేసు అన్నిటిని చేర్చుకొన్నాడు. (1) పిడికిలి మరియు మొద్దుబారిన వస్తువులవలన కమిలిపోయి బయటకు తెలియకుండా హాని చేయునటువంటి గాయములు (మత్తయి 26:67; మార్కు 14:65; లూకా 22:63). (2) కొరడాతో కొట్టగా ఏర్పడే చారలులాంటి గాయములు. (3) ఆయన తలపై సైనికులు కూరిన ముళ్ళకిరీటములోని ముళ్ళులాంటి పదునైన వస్తువులవలన ఏర్పడిన గాయములు (మత్తయి 27:29). (4) "... వారు [ఆయన] చేతులను మరియు [ఆయన] కాళ్ళను పొడుచుట ద్వారా ఏర్పడిన" రంధ్రపు గాయములు (కీర్తన 22:16). శరీరము యొక్క బరువును చేతులు మోయలేవు. చీలలు

ఆయన మణికట్టువరకు వెళ్ళినవి, మణికట్టు చేతిలోని భాగము. (5) ఆయన ప్రక్కలో సైనికులు బల్లెముతో పొడిచినప్పుడు యేసు చనిపోయాడని తెలిపిన గాటుపెట్టిన గాయం (యోహాను 19:34).

ఆయన మరణించాడని ఖచ్చితముగా వారు తెలుసుకొనునంత వరకు రోమా సైనికులు బాధితుని విడిచిపెట్టలేదు. సిలువపైన యేసు చనిపోయాడని బైబిలు బోధిస్తుంది.

యేసు అనుభవించిన నొప్పిని మరియు శ్రమలను గూర్చి చాలా కొద్ది వివరణ ఇవ్వబడింది. సాధ్యమైనంతవరకు భయంకరమైన విషయములను లేఖనములలో వ్రాయకుండ తొలగించబడ్డాయి. పాపులు యేసు మరణమువలన రక్షణ పొందుదురు, ఆయన బాధలవలన కాదు. అయినను శ్రమలన్ని స్పష్టముగా వివరించబడెను. సిలువ అనేది నిశ్శబ్దమైన మరణము; నేరస్తులు శక్తిని కలిగి ఉండుట లేదా బిగ్గరగా అరచుటకు ఊపిరాడదు. కొరడాలతో కొట్టడం అనేది "చిన్న మరణం"గాను; సిలువవేయడం "పెద్ద మరణం"గాను పిలువబడుచున్నది.

యెషయా 53ను జాగ్రత్తగా చదువుము. సిలువ యొక్క బాధను బట్టి నీ హృదయమును మొద్దుబారినదిగా చేసుకోవద్దు. ఈ భయ భ్రాంతినుండి నీవు బయట పడడానికి సమ్మతించకు!

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*